

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | శుక్రవారం 02 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 12 | పేజీలు : 04, వెల రూ.2

పైదుబాయ్ ఘటన.. పైలట్ స్మిత్ మచ్చర్ యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్



కో-పైలట్ దాడి ఘటనలో గాయపడిన స్మిత్ మచ్చర్

చికిత్స కోసం యూఏఈకి తరలింపు

స్మిత్ మచ్చర్ ఆరోగ్యం నిలకడగా ఉందన్న భారత రాయబార కార్యాలయం

హైదరాబాద్ : పైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన దాడిలో గాయపడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం యూఏఈకు ఎయిర్‌లిఫ్ట్ చేశారు. దుబాయ్-ఇజ్రాయెల్ విమానంలో కో-పైలట్ దాడికి దిగిన అనంతరం, ఆ విమానం సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ అయిన విషయం విదితమే. విమానం ల్యాండ్ అయిన వెంటనే కెప్టెన్ మచ్చర్‌ను అక్కడి సైనిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయనను తదుపరి వైద్యం కోసం యూఏఈకి తరలించగా, స్మిత్ మచ్చర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. మిగతా..2లో

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

కరవు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

హైదరాబాదర్: రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. తీవ్ర వర్షాభావం వల్ల దాదాపు 235 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. మిగతా..2లో

రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ



- ఏపీలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించామని మంత్రి నారాయణ అన్నారు.
- రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ

నెల్లూరు, అక్టోబర్ 1: ఏపీలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించామని మంత్రి నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. వైజాగ్, విజయవాడలో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు ఇచ్చామని చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'నెల్లూరులోనూ గతంలో 1450 మందికి పట్టాలిచ్చామని తెలిపారు. త్వరలో మరో 1250 మందికి పట్టాలిస్తాం. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల్లో విజయం సాధిస్తాం. నా కుటుంబ సభ్యుల్లో కూడా ఎవరూ రాజకీయాల్లోకి రారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- గత వైఎస్సార్సీపీ పాలనలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయారని కూటమి ప్రభుత్వంలో వారంతా ఏపీకి క్యూ కడుతున్నారని చంద్రబాబు అన్నారు.
- బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.



అమరావతి : 34 శాతం బీసీ రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని అర్వపల్లిలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ అంశంపై స్పందించారు. ఎన్టీఆర్ కాలం నుంచి బీసీలు అండగా ఉన్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో తానే 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశానని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన గొడ్డలిపార్టీ రిజర్వేషన్లను 24 శాతానికి మార్చిందని విమర్శించారు. దీంతో 1.68 లక్షల ఉద్యోగాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. మళ్లీ తాము అధికారంలోకి వచ్చాక 34 శాతానికి పెంచామని తెలిపారు. కానీ గొడ్డలి పార్టీ మరోసారి కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకుందని మండిపడ్డారు.

లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు..

ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన



కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్‌ను ఇంటర్వ్యూ చేసిన రాజ్‌దీప్

స్క్రిప్ట్ లేకుండా కఠిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని కొనియాడిన వైనం

చాలా స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని ప్రశంస

అమరావతి : సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్.. ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్‌పై ప్రశంసలు కురిపించారు. తాను చేసిన ఇంటర్వ్యూలో లోకేశ్ వ్యవహరించిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన ప్రశ్నలకు మిగతా..2లో

మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?



- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ

ఢిల్లీ : దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15-అక్టోబర్ 21 మధ్య ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు- మూడు రోజుల్లో ముగియనున్నాయని వెల్లడించింది. చెన్నైలోని పల్లికరణైలో

కో-పైలట్‌కు 'తీవ్ర ఇస్లామిస్ట్ భావజాలం'..

నెతన్యాహు సంచలన ఆరోపణలు!

- భారత పైలట్ స్మిత్‌పై దాడి చేసిన కో-పైలట్ ఒమన్ జాతీయుడని ఇజ్రాయిల్ చెబుతోంది.
- భారత పైలట్‌పై దాడి చేసిన కో-పైలట్ "ఇస్లామిస్ట్ ఇండోక్ట్రినేషన్"కు గురయ్యాడని చెప్పారు.



ఢిల్లీ : పైదుబాయ్ 1073 విమానం ఘటనలో భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడి, విమానాన్ని కూల్చే ప్రయత్నంపై ఇజ్రాయిల్ దర్యాప్తు చేస్తోంది. యూఏఈతో కలిసి దర్యాప్తులో పాలుపంచుకుంటోంది. ఈ దాడి ఘటనలో కో-పైలట్ తీవ్ర ఇస్లామిక్ భావజాలానికి ప్రభావితమై ఉన్నాడని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఈ ఘటన వెనక అతడికి ఎవరైనా సహకరించారా? ఇరాన్‌తో ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత పైలట్ స్మిత్‌పై దాడి చేసిన మిగతా..2లో

ఆసియా క్రీడల విజేతలకు ప్రధాని మోదీ ప్రశంసలు..

సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ మెడలిస్టులకు అభినందనలు!

- అంతర్జాతీయ వేదికపై అసాధారణ నైపుణ్యంతో దేశ ప్రతిష్టను పెంచిన అథ్లెట్ల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.
- ప్రతికూల పరిస్థితుల్లోనూ అద్భుతమైన సంకల్పంతో పోరాడి పోడియంపై సముచిత స్థానం దక్కించుకున్నారని ప్రశంసించారు.



ఢిల్లీ : జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచి సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ విభాగాల్లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఘనంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికపై అసాధారణ నైపుణ్యంతో దేశ ప్రతిష్టను పెంచిన అథ్లెట్ల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఒత్తిడిని అధిగమించి కాంపౌండ్ ఆర్చరీ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించిన గణేష్ మణి రత్నం తిరుమూరుపై ప్రధాని ప్రశంసల జల్లు కురిపించారు.

వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా?



- వచ్చే ఎన్నికల వరకు రేవంత్, మహేష్ కలిసి ఉంటారా అని జీవన్ రెడ్డి ప్రశ్న
- వీళ్ల జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలో ఉన్న ఒక్క ఎమ్మెల్యే స్థానం కూడా గెలవలేదని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ జోడీ ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించారు. వీరి జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వీళ్లు గొప్పగా చెప్పుకుంటున్నారని...

మా ఆస్తులు.. మీ ఆస్తులు..

విచారణకు సిద్ధమా?

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. మిగతా..2లో

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?



బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ

హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు

కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ

హైదరాబాద్: ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

రెండేళ్లలో అధికమొత్తంలో నిధులు కేటాయించాం: మంత్రి నారాయణ

నా కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయరు. ఇవన్నీ వట్టి ఆరోపణలు. నాపై ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా.. నేను పట్టించుకోను. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగానే కన్పిస్తుంది. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజలకు సేవ చేస్తాను' అని మంత్రి నారాయణ అన్నారు.

మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

ఆసియా క్రీడల విజేతలకు ప్రధాని మోదీ ప్రశంసలు..

సెయిలింగ్, ఆర్చరీ, స్క్వాష్ మెడలిస్టులకు అభినందనలు!

తీవ్రమైన పోటీలోనూ సంయమనం, అచంచలమైన పోరాట పటిమ కనబరిచి అద్భుత విజయాన్ని అందుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు పోటీల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మహిళల స్క్వాష్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అనహత్ సింగ్, జోష్నా చినప్ప, తన్వి ఖన్నా, షమీనా రియాజ్‌ల బృందాన్ని ప్రధాని మోదీ అభినందించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అద్భుతమైన సంకల్పంతో పోరాడి పోడియంపై సముచిత స్థానం దక్కించుకున్నారని ప్రశంసించారు. భారత మహిళా స్క్వాష్ క్రీడాకారిణులు సాధించిన ఈ విజయం దేశంలో ప్రాచుర్యం పొందుతున్న స్క్వాష్ క్రీడ వైపు యువతను మరింతగా ఆకర్షించడానికి, వారిలో సరికొత్త స్ఫూర్తిని నింపడానికి ఎంతగానో దోహదపడుతుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు సెయిలింగ్ పురుషుల, మహిళల స్కిఫ్ విభాగాల్లో రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్న సెయిలర్ల కృషిని కూడా ప్రధాని కొనియాడారు. దేశానికి గౌరవం తెచ్చిన ప్రతి అథ్లెట్ శ్రమను గుర్తిస్తూ రాబోయే ఈవెంట్లలో భారత బృందం మరిన్ని పతకాలతో స్వదేశానికి తిరిగి రావాలని మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

కో-పైలట్‌కు 'తీవ్ర ఇస్లామిస్ట్ భావజాలం'..

నెతన్యాహు సంచలన ఆరోపణలు!

కో-పైలట్ ఒమన్ జాతీయుడని ఇజ్రాయిల్ చెబుతోంది. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నెతన్యాహూ మాట్లాడుతూ.. భారత పైలట్‌పై దాడి చేసిన కో-పైలట్ "ఇస్లామిస్ట్ ఇండోక్ట్రినేషన్"కు గురయ్యాడని చెప్పారు. తీవ్రమైన ఇస్లామిక్ భావజాలాన్ని పదే పదే బోధించి, దానితో ప్రభావితం చేశారని అన్నారు. పైలట్ స్మిత్ మచ్చర్ కో-పైలట్ దాడికి గురైనప్పటికీ, రక్తమోడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపులు తెరిచారు. దీంతో ప్రయాణికులు కాక్‌పిట్‌లోకి చేరి, కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలోని ఒక చిన్న ఎయిర్ పోర్టులో సుక్షితంగా విమానం ల్యాండైంది. ఈ ప్రమాదం నుంచి 180 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. గాయాలపాలైన స్మిత్ ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతున్నారు.

ఫ్లైదుబాయ్ ఘటన.. పైలట్ స్మిత్ మచ్చర్ యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్

కాగా, సహ పైలట్ జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ, కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు.

వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి,

మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా?

వీళ్లు ఎన్ని రోజులు కలిసుంటారో వీళ్లకే తెలియదని ఎద్దేవా చేశారు. ఈయన పీసీసీ ప్రెసిడెంట్ గా ఉంటాడో లేదో ఆయనకు తెలియదని... ఆయన సీఎంగా ఉంటాడో లేదో ఈయనకు తెలియదని అన్నారు. మీ జోడీ, మీ పేర్లు చూసి జనాలు ఓట్లు వేసినట్టయితే... 2023 ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో 7 నియోజకవర్గాలుంటే ఒక్కటైనా గెలిచావా రేవంత్ రెడ్డీ? అని ప్రశ్నించారు..

రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ

త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్ నినో పరిస్థితులు, చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సూచనలు స్వీకరించాలని నిర్ణయించారు. కరవు మండలాల ప్రకటనతో పాటు తగిన సాయం చేయాలని కేంద్రాన్ని కోరాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే దిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించాలని నిర్ణయించారు.

ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం

ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. డిసెంబరులో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నిర్వహణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కుటుంబ యజమాని మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇచ్చే పథకాన్ని వచ్చే నెల 19న ఇందిరాగాంధీ జయంతి రోజున ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపైనా చర్చించే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేస్తుందని సమాచారం.

113 కేజీల గోల్డ్ స్మగ్లింగ్ కేసు

నటి రన్యా రావుకు భారీ జరిమానా

రన్యా రావుకు రూ.89 కోట్ల జరిమానా విధించిన కస్టమ్స్ శాఖ- దుబాయ్ నుంచి బెంగళూరుకు బంగారం అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు- ఏడాది కాలంలో 113 కిలోల బంగారం రవాణా చేసినట్లు డీఆర్ఐ గుర్తింపు దుబాయ్ నుంచి బెంగళూరుకు బంగారం అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నడ చిత్రసీమ నటి, మోడల్ రన్యా రావుకు మరో చిక్కు ఎదురైంది. అంతర్జాతీయ బంగారం స్మగ్లింగ్ కేసులో ఆమెకు కస్టమ్స్ శాఖ రూ.89 కోట్ల జరిమానా విధించింది. దీంతో కస్టమ్స్ చట్టం-1962 ప్రకారం ఈ జరిమానాను రన్యా రావు చెల్లించాల్సి ఉంటుంది.

ఏడాది కాలంలో 113 కిలోల బంగారం

ఆ కేసును దర్యాప్తు చేసిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు, 2024 మార్చి 7 నుంచి 2025 ఫిబ్రవరి 18 మధ్య కాలంలో రన్యా రావుతో పాటు కేసులో నిందితులుగా ఉన్న మరికొందరు దుబాయ్ నుంచి బంగారం అక్రమ రవాణాలో పాల్గొన్నట్లు గుర్తించారు. దర్యాప్తులో వెలువడిన వివరాల ప్రకారం, నిందితులు దాదాపు ఏడాది కాలంలో 113 కిలోల బంగారాన్ని రవాణా చేయడంలో పాలుపంచుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో రన్యా రావుతో పాటు తరుణ్ కొండరాజు, సాహిల్ జైన్, భరత్ జైన్‌లను కూడా అరెస్టు చేశారు.

ఇతర నిందితులకూ భారీ జరిమానా

రన్యా రావుకు రూ.89 కోట్ల జరిమానా విధించడంతో పాటు కేసులోని ఇతర నిందితులపైనా కస్టమ్స్ శాఖ భారీ మొత్తంలో జరిమానాలు విధించింది. సాహిల్ జైన్, భరత్ జైన్‌లకు చెరో రూ.53 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. తరుణ్ కొండరాజుకు రూ.49 కోట్ల జరిమానా విధించింది. ఆ మొత్తాలను కస్టమ్స్ చట్టం ప్రకారం నిర్దేశించిన విధానంలో చెల్లించాల్సి ఉంటుంది.

షోకాజ్ నోటీసుల తర్వాత

తాజాగా జరిమానా ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు డీఆర్ఐ అధికారులు నిందితులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారికి విధించనున్న జరిమానాల గురించి ఆ నోటీసుల్లో వివరించారు. ఆ తర్వాత నిందితులు కస్టమ్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం నోటీసుల సమీక్షను కోరుతూ సంబంధిత కస్టమ్స్ అధికారిని ఆశ్రయించారు. నిందితుల వాదనలను అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. విచారణ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం కస్టమ్స్ శాఖ తాజాగా జరిమానా ఉత్తర్వులు జారీ చేసింది. నిర్దేశించిన విధానంలో జరిమానా చెల్లించడంలో నిందితులు విఫలమైతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. వర్తించే నిబంధనల ప్రకారం జరిమానా మొత్తాన్ని వసూలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టవచ్చు. అవసరమైతే నిందితుల ఆస్తులను జప్తు చేయడం సహా తదుపరి వసూలు చర్యలు తీసుకునే అవకాశం

లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు.. ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

మొదటి పేజీ తరువాయి

కూడా ఎలాంటి స్క్రిప్ట్ లేకుండా సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని కొనియాడారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో రాజ్‌దీప్ సర్దేశాయ్.. మంత్రి లోకేశ్‌ను ముఖాముఖి ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఏపీ అభివృద్ధి, జాతీయ రాజకీయాలు, ఇతర అంశాలపై పలు ప్రశ్నలు సంధించారు. ఇంటర్వ్యూ చివరలో రాజ్‌దీప్ మాట్లాడుతూ... మీరు అడగబోయే ప్రశ్నల జాబితా ముందే ఇవ్వండి అని అడగని నాయకులను ఇంటర్వ్యూ చేయడం ఎప్పుడూ సులభంగా ఉంటుందని అన్నారు. ఈ



ఇంటర్వ్యూపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా నిన్న స్పందించారు. ఈ చర్చలో దేశం గురించి, రాష్ట్రం గురించి, పాలన గురించి, భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడినట్టు వెల్లడించారు. ఎలాంటి స్క్రిప్ట్ అవసరం లేకుండానే రాజ్‌దీప్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. అందుకు రాజ్ దీప్ నేడు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలపై గతంలో నాయకులందరూ ఇలాగే ఉండేవారని, కానీ ఇప్పుడు అది చాలా అరుదుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇతర నేతలు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారని భావిస్తున్నాను అంటూ రాజ్‌దీప్ మంత్రి లోకేశ్ కు కితాబిచ్చారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు - హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో లబ్ధిదారులకు చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. బీసీ వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు తెలిపారు. 45 ఏళ్లుగా టీడీపీకి వెన్నెముకగా ఉన్న బీసీలకు న్యాయం చేస్తామని చెప్పారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. రిజర్వేషన్లు రానీయకుండా వైఎస్సార్సీపీ చాలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. "పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాకుండా మానవీయ కోణంలో చూస్తున్నాం. ఏపీలో ఇచ్చే పింఛన్ ప్రపంచంలో ఎక్కడా ఇవ్వడం లేదు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంచాం. పేదల జీవన ప్రమాణాన్ని పెంచే దిశగా పనిచేస్తున్నాం. గడిచిన రెండేళ్లుగా ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. నాలుగో శనివారం ప్రజల ఆరోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టు నిర్వహిస్తున్నాం.పేదల సేవలో పాల్గొనటమే నాకు ముఖ్యం. డ్వాక్రా సంఘాలను శక్తిమంతమైన మహిళలుగా తయారుచేస్తున్నాం. 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తున్నాం. రాష్ట్రంలో మత్స్యకారులు, ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం : వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం ఫేజ్-1 పూర్తిచేసి కృష్ణా నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను రూ.35,000 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేస్తామన్నారు. సంకల్పంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. దీంతో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని వెల్లడించారు. హంద్రీనీవా ఫేజ్-1 పనులు పూర్తిచేసి కరవు ప్రాంతంలో రిజర్వాయర్లు నింపామని వివరించారు. మార్కాపురం కరవు ప్రాంతం ఎప్పటికీ బాగుపడదని అనుకున్నారని చెప్పారు. 30 ఏళ్లకు ముందు వెలిగొండకు తానే శంకుస్థాపన చేశానని, తానే ఫేజ్-1 పూర్తి చేశానని తెలిపారు. శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవస్వామికి కృష్ణమ్మ జలాలు తీసుకొచ్చామని అన్నారు. "పోర్టులు, హార్బర్‌లు, ఎయిర్‌పోర్టులు పూర్తిచేస్తున్నాం. రాయలసీమను రతనాలసీమ చేస్తామని చెప్పాం చేసి చూపిస్తున్నాం. సిమెంట్ రోడ్లు వేస్తాం, పంచాయతీ రోడ్లు బాగు చేస్తాం. గత ప్రభుత్వం గుంతలు తవ్వింది, మేము పూడుస్తున్నాం. ఎక్కడైనా గుంతలు కనిపిస్తే అధికారులే బాధ్యత వహించాలి. ఎక్కడ చూసినా గుంతలు లేని రహదారులు కనపడాలి. అత్యవసరం కింద రోడ్డు డాక్టర్‌ను తీసుకొస్తున్నాం. రోడ్డుపై గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చేలా ఏర్పాట్లు. సంక్షేమంతో సామాజిక భద్రత అభివృద్ధితో సంపద సృష్టి సాధ్యం. సుపరిపాలనతో నాణ్యమైన, మెరుగైన జీవనం తథ్యం. అభివృద్ధిలో పోటీతత్వం ఉండాలి కుట్రలు కాదు." - చంద్రబాబు, ముఖ్యమంత్రి గత వైఎస్సార్సీపీ సర్కార్ లో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయారని, కూటమి



ప్రభుత్వంలో వారంతా ఏపీకి క్యూ కడుతున్నారని చంద్రబాబు అన్నారు. రేపల్లెకు వస్తే కొత్త టానిక్ తీసుకున్నంత బలంగా ఉందన్నారు. 'మీ నమ్మకమే మాకు వెయ్యి ఏనుగుల బలం' అని తెలిపారు. ప్రజల దెబ్బకు రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా పోయిందని చెప్పారు. ప్రజల దెబ్బతో జగన్ అలిగాడని అసెంబ్లీకే రానంటున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజలే తమకు ప్రతిపక్షమని వివరించారు. ఇటీవల కొన్ని సర్వేల్లో చూశామని, వైఎస్సార్సీపీ గ్రాఫ్ పడిపోతోందని సీఎం వ్యాఖ్యానించారు. 'చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నా. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నా. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఈ సందర్భగా అనగాని సత్యప్రసాద్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. భూసమస్యలను అనగాని శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని' చంద్రబాబు వివరించారు.

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

మొదటి పేజీ తరువాయి

సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు,



రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?

మొదటి పేజీ తరువాయి

ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఐ×ూ)లో ఈశాన్య రుతుపవనాల అంచనాకు సంబంధించి వివిధ శాఖల ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర, తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈశాన్య రుతుపవనాలకు సంబంధించి ఐఎండీతో కలిసి చెన్నై వాతావరణ శాఖ ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో ఐఎండీ చీఫ్ మహాపాత్ర కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- 21 మధ్య ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు మరో 2-3 రోజుల్లో ముగియనున్నాయి. ఈశాన్య రుతుపవనాల కాలంలో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, దక్షిణ కేరళలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ నెలలో దక్షిణ తమిళనాడు, ఉత్తర తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, కేరళలోని కొండ ప్రాంతాల్లో సాధారణ లేదా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. నవంబర్ చివరి వరకు ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుంది. రుతుపవనాల సమయంలో దక్షిణ ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం చాలా బలంగా ఉంది. ఇది నవంబర్ చివరి వరకు బలంగా ఉండి, ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పడుతుంది. అయితే ఈ ఎల్ నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చు." అని మహాపాత్ర వ్యాఖ్యానించారు.

'ఆ ప్రాంతాల్లో తుపాను ప్రభావం తక్కువ'

ప్రస్తుతం ఎల్ నినో తటస్థ స్థితిలో ఉందన్నారు ఐఎండీ చీఫ్ మహాపాత్ర. అయితే రాబోయే కొద్ది నెలల్లో పాజిటివ్ దశకు మారుతుందని అంచనా వేశారు. తుపానుల దక్షిణ దిశగా ఏర్పడతాయని పేర్కొన్నారు. దీంతో దక్షిణ ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ వంటి దక్షిణ ప్రాంతాలపై తుపాను ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులపై 2021 నుంచి ఐఎండీ కచ్చితమైన అంచనాలను వేస్తోందని చెప్పారు. 20162020 కాలంలో వాతావరణ శాఖ అంచనాల్లో లోపం 7.9 శాతంగా ఉండగా, 20212025 కాలంలో అది 2.2 శాతానికి తగ్గిందని గుర్తు చేసుకున్నారు. ఇది అంచనాల కచ్చితత్వంలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుందని అన్నారు.

అలా చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించొచ్చు : చంద్రమోహన్

ప్రకృతి వైపరీత్యాలను మనం పూర్తిగా నివారించలేకపోయినప్పటికీ సరైన స్పందన, ముందస్తు జాగ్రత్తల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ అభిప్రాయపడ్డారు. సమీకృత ప్రణాళిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వివిధ రంగాల ఉమ్మడి కృషి కారణంగా గతంతో పోలిస్తే తమిళనాడులో విపత్తుల తీవ్రత క్రమంగా తగ్గిందని గుర్తు చేశారు. రుతుపవనాల సన్నద్ధత చర్యలకు వాతావరణ సూచనలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. గత 150 ఏళ్లలో భారత వాతావరణ శాఖ తన సూచనా సామర్థ్యాలను ఎంతో మెరుగుపరుచుకుందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు గ్రామ స్థాయి వరకు కూడా కచ్చితమైన



వాతావరణ సమాచారాన్ని అందించే స్థాయికి చేరుకుందని కొనియాడారు. "తమిళనాడు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఏజెన్సీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 ఆటోమేటిక్ వర్షమాపక యంత్రాలను, 100కు పైగా ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ ఏడాది మరో 1,000 వర్షమాపక యంత్రాలను ఏర్పాటు చేయనున్నాం. అలాగే భవిష్యత్తులో ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఒక వర్షమాపక యంత్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ సాంకేతికత సహాయక, పునరావాస చర్యలను ముందుగానే ప్రణాళిక చేసుకోవడంలోనూ, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలోనూ ఉపయోగపడుతుంది. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు తమిళనాడు సీఎం విజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. " అని చంద్రమోహన్ స్పష్టం చేశారు.

9వ తరగతి పాఠ్యపుస్తకంలో కీలక మార్పులు- కొత్తగా ఆదాయపు పన్ను లెక్కలు, పురాతన దేవాలయాల చరిత్ర!

తొలిసారిగా 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంగా పర్సనల్ ఇన్‌కంటాక్స్- కొత్త పన్ను విధానంలోని శ్లాబ్స్ ఆధారంగా టాక్స్ లెక్కించే విధానంపై వివరణ- 1000-1700ఱు జఱు నాటి ఆలయాల ప్రాముఖ్యతను సిలబస్‌లో చేర్చిన

ఢిల్లి : విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించేలా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 9వ తరగతి పాఠ్య పుస్తకాల్లోని సిలబస్‌లో కీలక మార్పులు చేసింది. తొలిసారిగా 9వ తరగతి నుంచే వ్యక్తిగత ఆదాయ పన్ను (పర్సనల్ ఇన్‌కం టాక్స్) టాపిక్‌ను చేర్చింది. పన్నులను నిజాయతీగా, నిర్దిష్ట సమయంలోగా చెల్లించడం ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అనే సందేశాన్ని కూడా పాఠ్యపుస్తకంలో ప్రస్తావించింది . 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్- పార్ట్ 2) పేరుతో రూపొందించిన 9వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకాన్ని మంగళవారం రోజు విడుదల చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు 6 నెలల తర్వాత ఈ పుస్తకం అందుబాటులోకి వచ్చింది. ఈ పుస్తకంలోని మొదటి భాగాన్ని జూన్ నెలలోనే విడుదల చేశారు. మరోవైపు క్రీస్తు శకం 1000 నుంచి 1700 మధ్యకాలంలో భారతీయ దేవాలయాల ప్రాముఖ్యంపైనా ప్రత్యేక ఛాప్టర్‌ను తీసుకొచ్చింది.

కొత్త పన్ను విధానంలోనే టాక్స్ టాపిక్

వాస్తవానికి ఇన్‌కం టాక్స్ అనేది కాస్త క్లిష్టమైన సబ్జెక్ట్. ఆదాయాన్ని బట్టి ఎంత పన్ను పడుతుంది, తగ్గింపులు, మినహాయింపులు ఎలా ఉంటాయి, టీడీఎస్, టీసీఎస్, టాక్స్ ఫైలింగ్, రిఫండ్ ఇలా చాలా అంశాలు ఉంటాయి. కానీ ఇప్పుడు 9 వ తరగతి నుంచే విద్యార్థులు దీని గురించి తెలుసుకోనున్నారు. ఇక 9వ తరగతి విద్యార్థులు


ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

60వ ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, అక్టోబర్1, దరువు న్యూస్: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.అందులో భాగంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 60వ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమకు ఎదురవుతున్న స్థానిక,మౌలిక వసతులు, రెవెన్యూ, పింఛన్లు, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అర్జీలను సమర్పించారు. ప్రజల నుంచి



అందిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించి,సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులతో మాట్లాడారు.కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావడానికి ప్రజా దర్బార్ ఒక వేదికగా ఉపయోగపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధి,పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

75 గంటల డప్పు మోతకు తరలిరండి

- బీజేపీ నాయకులు జయరాం పిలుపు



నంబులపూలకుంట, అక్టోబర్ 1,దరువు న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి నగరంలో అక్టోబర్ 7,8,9తేదీల్లో నిర్వహించనున్న 75 గంటల డప్పు మోత కార్యక్రమానికి సత్యసాయి జిల్లా వ్యాప్తంగా డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ జయరాం పిలుపునిచ్చారు. నంబులపూలకుంట మండల కేంద్రంలోని శివాలయం వద్ద గురువారం డప్పు కళాకారులతో సన్నాహక సమావేశంనిర్వహించారు.బీజేపీ ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఆలోచనల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు,జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ సూచనలు,సలహాలతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, 75 గంటల డప్పు మోత కార్యక్రమం రాష్ట్ర కన్వీనర్ శాంతకుమార్ మాట్లాడుతూ డప్పు కళాకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.తిరుపతిలో జరగనున్న కార్యక్రమం వివరాలను కళాకారులకు వివరించి,వారి భాగస్వామ్యంపై చర్చించారు.ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు రెడ్డెప్ప,చలపతి,కదిరప్ప, దేవేంద్రతో పాటు వివిధ కుల సంఘాల నాయకుల సహకారంతో నంబులపూలకుంట మండలంలోని డప్పు కళాకారులను ఏకం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి 100 మందికి పైగా డప్పు కళాకారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపుల రామాంజనేయులు, రామచంద్ర, రమణ, నారాయణ, సురేష్, గంగాధర, శ్రీరాములు, వివిధ కుల సంఘాల నాయకులు,డప్పు కళాకారులు పాల్గొన్నారు.

జర్నలిస్టు యూనియన్ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

బ్రహ్మసముద్రం,అక్టోబర్1,దరువు న్యూస్: కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్ర బాబు ఆదేశాల మేరకు,మండల పార్టీ అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు దిశ నిర్దేశంతో బ్రహ్మసముద్రం మండలం, గోంచిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుభోదయం సమయంలో అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం కింద అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు వారి ఇంటివద్దనే పెన్షన్ నిధులను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరు స్వామి,డీలర్ ఆనందు,పార్టీ కార్యకర్తలు బోయ వన్నూరు స్వామి,బోయ పాతన్న,బోయ జయన్న,హెచ్ గోవిందా,పాఠశాల కమిటీ చైర్మన్ దొన తిమ్మ రాయుడు,వైస్ చైర్మన్ కళావతి,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పుల్లికుంట రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం

విచ్చేయుచున్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ

అమరాపురంఅక్టోబర్1,దరువు న్యూస్:అమరాపురం మండలంలో పల్లె పండుగ 3.0 భాగంగా పుల్లికుంట గ్రామానికి అమరాపురం నుండి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేస్తున్నట్లు పుల్లికుంట టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు తెలిపారు. ఎన్నో దశాబ్దాల కలను ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీలు ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేయించారు.పుల్లికుంటరోడ్డు నిర్మాణమునకు 2 కోట్ల 40 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.కావున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు,సీనియర్ లీడర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శకునప్ప,స్థానిక టిడిపి నాయకులు నాగరాజప్ప,రాజు యాదవ్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో

పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

అనంతపురం,అక్టోబర్1,దరువు న్యూస్: నగరంలోని రెండవ రోడ్డు,మారుతి నగర్ లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి.పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శ్రీకారం.మారుతి నగర్ 3వ క్రాస్ లో రూ. 24.52 లక్షలతో సిసి,డ్రైన్ కు ,మారుతి నగర్ లోని విజేత మార్ట్ ప్రక్కన రూ. 48.39 లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.



రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

ముదిగుబ్బ, అక్టోబర్01, దరువు న్యూస్: ముదిగుబ్బ మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లి సమీపన 42 జాతీయ రహదారిలో రాళ్ల అనంతపురం క్రాస్ దగ్గరలో ద్విచక్ర వాహనం పై వెళుతున్న కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన రామచంద్ర వయసు (62) వెనుక వైపు నుండి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలైనాడు.పూర్తి వివరాలు పోలీసు ద్వారా తెలియాల్సి ఉంది.



రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయానికి 'స్వచ్ఛ'పురస్కారం

రాప్తాడు,అక్టోబర్ 01,దరువు న్యూస్:అనంతపురం జిల్లాలోని,రాప్తాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి 'స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం'విభాగంలో విశిష్ట అవార్డు లభించడం అధికారుల,సిబ్బంది సమష్టి కృషికి దక్కిన తగిన గుర్తింపుగా నిలిచింది.కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రతను నిరంతరం కాపాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలందించడంలో అధికారులు, సిబ్బంది చూపుతున్న ప్రత్యేక చొరవకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛత ప్రమాణాలను పెంచడానికి,పాలనను మెరుగుపరచడానికి అధికారులతో కలసి సమన్వయంతో కృషి చేసిన ఎంపీడీఓ విజయలక్ష్మికి డిప్యూటీ ఎంపీడీవోలు అశోక్ బాబు,అచ్యుతానంద బాబు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భానురేఖ,వి.బిజీ రామ్ జీ మరియు కార్యాలయ సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



కిసాన్ మేళాలో పాల్గొని స్టాల్స్,ఎగ్జిబిషన్ కేంద్రాలను పరిశీలించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

కదిరి,అక్టోబర్1, దరువు న్యూస్:కదిరి వ్యవసాయ పరిశోధన స్థానంలో శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో,వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటీఎంఏ)నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్,ఎగ్జిబిషన్ కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు.రైతులకు అందుబాటులో ఉన్న నూతన వంగడాలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సంరక్షణ విధానాలు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిసాన్ మేళాలు రైతులకు ఎంతో ఉపయోగకరం రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరువ చేయడంతో పాటు,శాస్త్రవేత్తలు,వ్యవసాయ నిపుణులు,అధికారుల నుంచి నేరుగా సలహాలు,సూచనలు పొందేందుకు కిసాన్ మేళాలు మంచి వేదికలని ఎమ్మెల్యే



పేర్కొన్నారు. రైతులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావంపై ముందస్తు చర్యలు ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు,వర్షపాతం లోటు,అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగానే అధికారులతో సమీక్షలు నిర్వహించి,అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు రైతులకు అవగాహన కల్పించేలా ఆదేశాలు ఇచ్చారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపిక,విత్తనాల వినియోగం,నీటి పొదుపు,నేలలో తేమను కాపాడుకోవడం,ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక వంటి అంశాల్లో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చుకోవడం ద్వారా రైతులు ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని,రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ సూచనలు అందించడంలో వ్యవసాయ శాఖ నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.

ఉరవకొండలో ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణకు విశేష స్పందన

ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణకు 191 క్రికెటర్లు హాజరు

మచ్చా రామలింగారెడ్డి,చైర్మన్,ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ



ఉరవకొండ,అక్టోబర్ 01,దరువు న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి పదును పెట్టాలని ఆర్డిటి నూతన క్రికెట్ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టిందని కొత్త ఊతంతో ముందుకు వెళ్తున్నది అని ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ లక్ష్యమని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారికి జాతీయస్థాయిలో ఉత్తమ క్రికెట్ శిక్షణను అందించి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లు చేయాలన్న లక్ష్యంతో మాంచో ఫెర్రర్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని జూనియర్ కళాశాల నందు రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది.ఉరవకొండలో ఆర్డిటి రూరల్ టాలెంట్ కు విశేషమైన స్పందన లభించింది అని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి అన్నారు.ఉరవకొండ జూనియర్ కళాశాల మైదానంలో అండర్-15 మరియు అండర్-18 వయసుల వారికి ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ నిర్వహించగా,మొత్తం 191 మంది క్రీడాకారులు నమోదు చేసుకుని ఎంపికకు హాజరయ్యారు.ఆర్డిటి ఆర్.డి కృష్ణవేణి



మాట్లాడుతూ క్రికెట్లో రాణించి ప్రతిభావంతులు అవ్వాలని ఆర్‌డిటి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇప్పటి వరకు మేము రెండు జిల్లాల్లో 11 కేంద్రాలకు చేరుకున్నాము,ఇంతమంది యువ క్రీడాకారులు ఎంపికకు హాజరవడం చూసి మేము చాలా ఉత్సాహంగా,సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి కోఆర్డినేటర్ కె.ప్రవీణ్,హెడ్ మాస్టర్ సత్యనారాయణ సెలెక్టర్లు నరేంద్ర,విజయ్, ప్రశాంత్ రెడ్డి,ఆర్‌డిటి కోచ్ ఇనాయతుల్లా,గోపి తదితరులు పాల్గొని ప్రతిభాన్వేషణను ప్రారంభించారు.

కర్ణం చిక్కప్ప గ్రౌండ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు

పరిశుభ్రతపై దృష్టి సారించాలంటున్న స్థానికులు



కళ్యాణదుర్గం,అక్టోబర్1,దరువు న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ కళాశాల కర్ణం చిక్కప్ప గ్రౌండ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రౌండ్‌లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు,వాటర్ ప్యాకెట్లు,ఇతర వ్యర్థ పదార్థాలు కనిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు.చిన్నారులు,మహిళలు, వృద్ధులు,పట్టణ ప్రజలు ప్రతిరోజూ వ్యాయామం కోసం వినియోగించే ఈ గ్రౌండ్‌లో చెత్త పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు.ఇటీవల ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ పంపిణీ కార్యక్రమం అనంతరం ఈ వ్యర్థాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గ్రౌండ్‌ను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు.వెంటనే అధికారులు స్పందించి గ్రౌండ్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు,వాటర్ ప్యాకెట్లు,ఇతర చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి కర్ణం చిక్కప్ప గ్రౌండ్‌ను శుభ్రం చేసి,భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

వంకపోరంబోకు భూములు ఆక్రమిస్తే ఉపేక్షించం

- ఇళ్లు నిర్మించుకున్నా.. కూలుస్తాం..
- రెవెన్యూ క్లీనిక్ ద్వారా పలు సమస్యలు పరిస్కారం
- అర్బన్ మండల తహసిల్దార్ రాజా



అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :

అనంతపురం అర్బన్ మండల పరిధిలోని వంకపోరంబోకు, చుక్కల భూములు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అనంతపురం అర్బన్ మండల తహసీల్దార్ డి.రాజా హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నా చట్ట ప్రకారం వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ నెలలో ప్రజల నుంచి అందిన వినతులపై నిర్వహించిన ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమ వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ డి.రాజా మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, వంకపోరంబోకు భూములు, చుక్కల భూములను అక్రమంగా ఆక్రమించడం, వాటిలో నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఆక్రమణలకు సంబంధించి గుర్తించిన ప్రాంతాల్లో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా ఇళ్లు లేదా ఇతర నిర్మాణాలు చేపడితే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, హక్కులు, రికార్డుల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని కోరారు. సెప్టెంబర్ నెలలో ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల నుంచి వివిధ సమస్యలపై 41 వినతులను స్వీకరించారు. అందులో 35 వినతులను పరిష్కరించడం జరిగిందని తహసిల్దార్ తెలియజేశారు. వచ్చిన వినతులు ఎఫ్‌పీ/గ్యాస్ ఏజెన్సీస్ 06, ఇంటి పట్టాలు 09, ల్యాండ్ గ్రాబింగ్ 03, ఆక్రమణలు 01, క్యాస్ట్ సర్టిఫికేట్ 03, ఇతర సమస్యలపై 19 అర్జీలు అందాయని తెలియజేశారు.

పీవీకేకేలో ఘనంగా ఫ్రెషర్స్ డే





అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :

అనంతపురం రుద్రంపేటలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ఫ్రెషర్స్ డే-2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం, అనంతపురము వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్‌వీఆర్ జ్యోతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. సాంకేతిక విద్యతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, సాఫ్ట్ స్కిల్స్, సృజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధునిక వసతులు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విద్యాసంస్థల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జీఎస్ఎన్ వైభవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానవీయ విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీత కార్యక్రమాలు తదితర ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలకడంతో కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ టి.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్ రెడ్డి, ఎస్‌బీఎల్‌జే కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లీనిక్ ద్వారా పలు సమస్యలు పరిస్కారం

- గత నెలలో పలు సమస్యలపై 63 వినతులు
- 44 సమస్యలకు పరిస్కారం, 19 వినతులు పెండింగ్
- రూరల్ మండల తహసిల్దార్ ఉదయ్ భాస్కర్



అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :

రెవెన్యూ క్లినిక్ ద్వారా అనంతపురం రూరల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అనంతపురం రూరల్ మండల తహసిల్దార్ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. గత నెలలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 63 వినతులు అందాయని తెలిపారు. వాటిలో పరిశీలన అనంతరం 44 సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. మరో 19 వినతులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిబంధనల మేరకు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు తమ భూములు, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్, సరిహద్దులు, వారసత్వం తదితర రెవెన్యూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి రెవెన్యూ క్లినిక్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవెన్యూ క్లినిక్ ద్వారా వినతులు అందించాలని తహసిల్దార్ కోరారు. గత నెలలో తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వినతులు ఈ విధంగా ఉన్నాయి.. ఆర్ఓఆర్ 45, సర్వే 08, క్యాస్ట్ సర్టిఫికేట్ 01, ఇతర సమస్యలపై 09 అర్జీలు అందాయని, వాటిలో 44 అర్జీలకు సరిస్కారం చూపించడం జరిగిందని తహసిల్దార్ ఉదయ్‌భాస్కర్ తెలియజేశారు. అర్హత, నిబంధనల మేరకు ప్రతి వినతిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకనే మారుమూల ప్రాంతానికి కూడా రోడ్లు

- 20ఏళ్ల రోడ్ల సమస్యలకు కూడా పరిష్కారం లభించింది : ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఏ.నారాయణపురం పంచాయితీలో పల్లె పండుగ 3.0
- పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- 62 డివిజన్లు, 4పంచాయతీల్లో గెలుస్తామన్న దగ్గుపాటి
- వైసీపీ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్న ఎంపీ అంబికా



అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :

కూటమి ప్రభుత్వం వచ్చాక మారుమూల ప్రాంతంలో కూడా కొత్త రోడ్లు కనిపిస్తున్నాయని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి ఆయన సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఏ.నారాయణపురం పంచాయితీ ఏఎస్ఆర్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. రాయల్‌నగర్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రెండేళ్లలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వంలో గుంతల రోడ్లతో ప్రజలు నరకయాతన అనుభవించారని విమర్శలు చేశారు.



రైజింగ్ రాయలసీమ పేరుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నారని, మదనపల్లిలో 40 వేల కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. మరో 60 వేల కోట్ల రూపాయలు పిపిపి మోడల్ లో తీసుకొస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను విస్తరించి అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తున్నారన్నారు. 107 కోట్లతో అమృత్ స్కీం కింద ఇంటింటికి తాగునీరు అందించబోతున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలు పట్టం కడుతారని, వచ్చే ఎన్నికల్లో 62 డివిజన్లు నాలుగు పంచాయతీల్లో విజయం సాధిస్తామన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో రెండేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆయన చొరవతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారన్నారు. పల్లె పండుగ పేరుతో కనివిని ఎరుగని రీతిలో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారని, ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నారన్నారు.

డయాలసిస్ పేషెంట్‌కు ఆసుపత్రికి వెళ్లి ఫించన్ అందజేత





అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :

రాప్తాడు నియోజకవర్గంలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా డయాలసిస్‌తో చికిత్స పొందుతున్న దోశెట్టి రవితేజకు రూ.10వేల పెన్షన్ అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సూచనలతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారుడికి పెన్షన్ అందించేందుకు సిబ్బంది ఇంటికి వెళ్లగా, ఆయన అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దీంతో వెల్ఫేర్ అసిస్టెంట్లు కే.రామాంజనేయులు, కార్తిక ఆసుపత్రికి వెళ్లి లబ్ధిదారుడిని పరామర్శించి, రూ.10వేల ఎన్‌టీఆర్ భరోసా ఫించన్ నగదును అందజేశారు. ఈ నగదు చికిత్సకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రేనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ రావూరి లక్ష్మీదేవి, కో-క్లస్టర్ ఇన్‌చార్జ్ భానుకోట రామాంజనేయులు, యూనిట్ ఇన్‌చార్జీలు కురుబ గోవిందరాజులు, మంగళ చిరంజీవి, మాజీ ఎంపీటీసీ భానుకోట లింగమయ్య, కో-యూనిట్ ఇన్‌చార్జీలు పేరం హరి, హాజీ మహమ్మద్ ఫిరోజ్, బూత్ కన్వీనర్ తాడిపత్రి దస్తగిరి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు పొడిగింపు

- తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 16న
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల (క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్) పరిశీలన గడువును 2026 అక్టోబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 అక్టోబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీకి రీ-షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈసీఐ లేఖ సెప్టెంబర్ 29-2026, సీఈఓ లేఖ సెప్టెంబర్ 30 2026 మేరకు ముఖ్యాంశాలు : నోటీసులు అందుకుని హాజరు కాని వారి నివాసానికి స్వయంగా వెళ్ళి బీఎల్ఓలు విచారణ జరపాలి. ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా కూడా విచారణ చేపట్టాలి. వారి బంధువులు ఎవరైనా ఉండి సరైన ధృవ పత్రాలు సమర్పిస్తే కూడా తీసుకోవచ్చును. ఎస్ఐఆర్ వ్యవధిలో రాత్రి బస కేంద్రాలు (నైట్ షెల్టర్లు), కార్మిక శిబిరాలు (లేబర్ క్యాంప్‌లు), నిరుపేదల బస్తీలు/కాలనీలు, ఇళ్లు లేని నిరాశ్రయులు ఉండే ప్రాంతాలు (బస్ షెల్టర్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే స్టేషన్లు, నగరాల ప్రధాన కూడళ్లు), ప్రత్యేకించి వెనుకబడిన గిరిజన సమూహాల (పీవీటీజీఎస్) వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి. ఓటరు జాబితా నిరంతర సవరణ ప్రక్రియ (కంటిన్యూయస్ అప్డేషన్) సమయంలో ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకోని లేదా మిగిలిపోయిన ఓటర్లు, తొలిసారి అర్హత సాధించిన కొత్త ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలి. డిక్లరేషన్ ఫారమ్ అనేది కేవలం ఎస్ఐఆర్ వ్యవధికి మాత్రమే వర్తిస్తుంది. నాన్-ఎస్ఐఆర్ వ్యవధిలో డిక్లరేషన్ లేకుండానే ప్రక్రియ ఉంటుంది. విచారణ దశలో భాగంగా ఇప్పటివరకు అనర్హులుగా అనంతపురం జిల్లాలో ప్రస్తుతానికి గుర్తించిన 23,439 మందికి సంబంధించి మరోసారి క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన (రీ-వెరిఫికేషన్) చేసి అర్హులైన వారిని జాబితాలో చేర్చాలని తెలియజేశారు.

అనధికార లేఅవుట్లపై కొరడా.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- లేఅవుట్లు, భవన నిర్మాణాలకు 'పుడా' అనుమతి తప్పనిసరి
- అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు చేస్తే ఉపేక్షించేది లేదు..
- చూసీచూడనట్లు వ్యవహరించే అధికారులపైనా శాఖాపరమైన చర్యలు
- జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశాలు



పుట్టపర్తి, అక్టోబర్ 1, దరువు న్యూస్ :

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో అనధికార లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. పెనుకొండ డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవోలు, డీఎల్పీవో, జిల్లా పంచాయతీ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి లేఅవుట్లు, భవన నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను గుర్తించి వెంటనే చట్టప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందస్తు అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్రజలను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనధికార లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వచ్చినా పట్టించుకోకుండా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన తర్వాతే ప్లాట్ల విక్రయాలు, భవన నిర్మాణాలు చేపట్టేలా స్థానిక అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వెంచర్ లేదా లేఅవుట్‌కు పుడా మంజూరు చేసిన లేఅవుట్ పర్మిషన్ నంబర్, అనుమతి పత్రాలను డెవలపర్ లేదా విక్రేత నుంచి పరిశీలించాలని సూచించారు. ప్లాట్ కొనుగోలు చేసే ముందు సంబంధిత లేఅవుట్‌కు అనుమతి ఉందో లేదో పుడా, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం లేదా సంబంధిత స్థానిక అధికారుల ద్వారా నిర్ధారించుకోవాలని ప్రజలకు సూచించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో లేదా పుడా కార్యాలయాన్ని సంప్రదించి ప్లాట్, భవనానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు ఒప్పందాలు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. సమావేశంలో పుడా సహాయ ప్రణాళికాధికారి, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మీ సమస్య పరిష్కరించామని ఇంటికి వెళ్లి చెబుతున్నాం

అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా.. వారి ఇంటికి వెళ్లి మీ సమస్య పరిష్కారమైందని చెబుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తూ.. వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పు నుంచి సీఎం చంద్రబాబు ఆదేశాలతో 60సార్లు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇందులో 1421సమస్యలు మా దృష్టికి వచ్చాయన్నారు. వాటిలో 1383సమస్యలకు పరిష్కారించామన్నారు. 38 సమస్యలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గతంలో కేవలం జిల్లా కలెక్టరేట్ లో మాత్రమే అర్జీలు స్వీకరించే వారన్నారు. అసలు వైసీపీ నాయకులు ప్రజల ఇబ్బందులను, మౌళిక వసతులు వంటి వాటి గురించి పట్టించుకునే వారు కాదన్నారు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అర్బన్ టీడీపీ కార్యాలయంలో కూడా గ్రీవెన్స్‌లు నిర్వహించి.. ప్రజల సమస్యలు వింటున్నామన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించి.. ఆ సమాచారాన్ని ఇంటికి వెళ్లి చెప్పడం కానీ లేదంటే ఫోన్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చేశారా అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు.

విద్యార్థులకు అన్నదానం, అవగాహన

అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :



నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో కోవూరు నగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానంతో పాటు అవగాహన కల్పించారు. శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో అనంతపురం నందు భరద్వాజ గోత్రం క్రీ.శే.లు రమణిబాబా పుణ్యతిథి సందర్భంగా అన్నదాన కార్యక్రమం వారి శిష్యులు సరళ, మోహన్‌రెడ్డి, సరళ, శ్రీవాణి, విజయ భాస్కర్‌రెడ్డి, గురు ప్రణీత్ రెడ్డి సహకారంతో గురువారం అన్నప్రసాద కార్యక్రమం చేశామన్నారు. అలాగే విద్యార్థులకు బియ్యం ప్యాకెట్‌తోపాటు సాయంత్రం వేళల్లో తినడానికి స్నాక్స్ అందించమన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువులో కొనసాగించాలన్నారు. చదువులో విజయం సాధించగలిగితే భవిష్యత్తులో జీవితంలోనూ విజయం సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలన్నారు.

విద్యార్థిగా ఉన్నప్పుడు తెలుసుకున్న విషయాలే భవిష్యత్తులో విజయానికి ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో స్వామి శ్రీ సత్యాత్మానంద, మేనేజర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ మేనేజర్‌గా తోట రామకృష్ణ

అనంతపురం, అక్టోబర్ 01, దరువు న్యూస్ :



ప్రముఖ ప్రైవేట్ వాణిజ్య బ్యాంకు యాక్సిస్ బ్యాంకు కదిరి శాఖ మేనేజర్‌గా తోట రామకృష్ణ నియమితులయ్యారు. గురువారం ఆయన కదిరి శాఖకు చేరుకుని ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. చీరాలలో విధులు నిర్వర్తిస్తున్న ఆయనను పదోన్నతిపై ఇక్కడికి బదిలీ చేశారు. నరసరావుపేటకు చెందిన రామకృష్ణ విజయవాడ లయోలా కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. దాదాపు 11 సంవత్సరాలుగా యాక్సిస్ బ్యాంకులో వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. తొలుత వినుకొండలో తర్వాత నరసరావుపేటలో, చీరాలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించారు. కదిరి శాఖలో నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను పలువురు ఉద్యోగులు, సిబ్బంది, ఖాతాదారులు అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ తోట రామకృష్ణ మాట్లాడుతూ, కదిరి ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలందించడమే తమ లక్ష్యమన్నారు. యాక్సిస్ బ్యాంకు కల్పిస్తున్న పలు సదుపాయాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.